ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన.. పోలీసులు కిందపడేశారన్న ప్రియాంకగాంధీ

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం

నిలువుటద్దం

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు – తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9059548848

హైదరాబాద్. ఎడిటర్:- వై. రమ నాగరాజు సంపుటి:-32 సంచిక:-224 గురువారం 08-10-2026

ఓటును కాపాడండి దేశాన్ని కాపాడండి

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2 లో..

ఇండియా కూటమి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో మిత్రపక్షాల నాయకులతో నిర్వహించిన "ప్రజాస్వామ్య పరిరక్షణ వారోత్సవం -- ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు.

గృహ వినియోగదారులకు 24 గంటలూ నిరంతర విద్యుత్ సరఫరా

- విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్ల నుంచి దాదాపు 20 వేల మెగావాట్లకు పెరిగింది
- జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినా ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా
- థర్మల్ విద్యుత్‌తో రాత్రివేళ పీక్ డిమాండ్‌ను అధిగమిస్తున్నాం
- పులిచింతల జలవిద్యుత్ కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతో పాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు

ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- ఇందిరమ్మ టవర్స్ వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- 5,218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు

2లో

క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా,

ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!
- ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్టు గుర్తింపు
- రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచన

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే

చర్చలకు సిద్ధంగా లేమని తేల్చి చెప్పిన కిమ్ ప్రభుత్వం

- ఒక్క మిల్లీమీటర్ మా భూభాగంలోకి వచ్చినా తీవ్ర పరిణామాలు తప్పవు: దక్షిణ కొరియాకు ఉత్తర కొరియా హెచ్చరిక
- దక్షిణ కొరియాకు ఉత్తర కొరియా తీవ్ర హెచ్చరిక జారీ
- తమ భూభాగంలోకి వస్తే తక్షణ ప్రతిచర్య ఉంటుందని స్పష్టీకరణ
- సరిహద్దులో ల్యాండ్‌మైన్ పేలుళ్ల ఘటనతో పెరిగిన ఉద్రిక్తతలు

పేలుళ్ల ఆరోపణలను ఖండించిన ఉత్తర కొరియా

ఇరు కొరియాల మధ్య మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు రాజుకున్నాయి. తమ భూభాగంలోకి ఒక్క మిల్లీమీటర్ అడుగుపెట్టినా తక్షణమే,- మిగతా 2 లో

పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, ప్రియాంక

- ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత
- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల భారీ నిరసన
- పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి ర్యాలీ
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన రాహుల్ గాంధీ
- ఆకాశవాణి భవన్‌లో బైఠాయించి కొనసాగుతున్న ఆందోళన

దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎ×=) ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేతలు - మిగతా 2 లో

27 లక్షల మంది విద్యార్థులకు వేడివేడి అల్పాహారం

2లో

- ఇది ఉచితం కాదు.. రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై పెట్టుబడి
- రూ.9.6 కోట్లతో మునగాలలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్
- 1,020 పాఠశాలల్లోని 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి అల్పాహారం

ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

- ప్రభుత్వాధినేతగా నిరంతరాయంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీ
- సిక్కిం మాజీ సీఎం పవన్ చామ్లింగ్ రికార్డును అధిగమించిన ప్రధాని
- ఒడిశాలో నవీన్ పట్నాయక్, బెంగాల్‌లో జ్యోతిబసు పేరిట సుదీర్ఘ పాలన రికార్డులు
- ప్రపంచంలో లీ క్వాన్ యూ, హున్ సేన్ వంటి నేతల సరసన చేరిన మోదీ
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఈ ఘనత సాధించడం విశేషం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ- మిగతా 2 లో

ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు

- రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు
- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి
- ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు- మిగతా 2 లో

కాలం -- అనుకూలం

ప్రతిరోజూ పంచాంగం తెలుసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

శాస్త్ర ప్రకారం ప్రతిరోజూ పంచాంగాన్ని తెలుసుకోవడం ద్వారా తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణాల విశిష్టతను తెలుసుకుని, శుభకార్యాలు మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను అనుకూల సమయాల్లో నిర్వహించుకోవచ్చు.

తిథి --- సంపదలు కలుగుతాయి. శుక్ల, కృష్ణ పక్షాల్లో కలిపి 15 తిథులు ఉంటాయి.

వారం --- ఆయుష్షు వృద్ధి కలుగుతుంది. వారాలు 7.

నక్షత్రం --- పాప పరిహారం కలుగుతుందని శాస్త్ర విశ్వాసం. మొత్తం 27 నక్షత్రాలు.

యోగం --- రోగ నివారణకు అనుకూలమని భావిస్తారు. మొత్తం 27 యోగాలు.

కరణం --- కార్యసిద్ధికి తోడ్పడుతుందని శాస్త్రోక్త విశ్వాసం. మొత్తం 11 కరణాలు.

ఓం శ్రీ గురుభ్యో నమః

అక్టోబర్ 8, 2026 గురువారం పంచాంగం

శ్రీ పరాభవ నామ సంవత్సరం

దక్షిణాయనం -- వర్ష ఋతువు -- భాద్రపద మాసం -- కృష్ణ పక్షం

తిథి: త్రయోదశి రాత్రి 9:53 వరకు. అనంతరం చతుర్దశి రాత్రి 8:57 వరకు.

వారం: బృహస్పతివారం (గురువారం)

నక్షత్రం: పుబ్బ రాత్రి 10:03 వరకు. అనంతరం ఉత్తర రాత్రి 9:48 వరకు.

యోగం: శుక్ల యోగం రాత్రి 12:58 వరకు. అనంతరం బ్రహ్మ యోగం రాత్రి 11:20 వరకు.

కరణం: గరజి ఉదయం 10:44 వరకు, వణిజ రాత్రి 10:16 వరకు. అనంతరం విష్టి ఉదయం 9:53 వరకు.

రాహుకాలం: మధ్యాహ్నం 1:30 నుంచి 3:00 వరకు

దుర్ముహూర్తం: ఉదయం 10:06 నుంచి 10:53 వరకు; మధ్యాహ్నం 2:48 నుంచి 3:35 వరకు

వర్జ్యం: ఉదయం 6:30 నుంచి 8:03 వరకు

అమృతకాలం: మధ్యాహ్నం 3:00 నుంచి 4:35 వరకు

సూర్యోదయం: ఉదయం 6:11 గంటలకు

సూర్యాస్తమయం: సాయంత్రం 5:56 గంటలకు

విశేషాలు ప్రదోషం, గజచ్ఛాయా, మహాలయ పక్షాలు (పితృపక్షాలు) -- 12వ రోజు

గురుబోధ ఉదయం పూట, ముఖ్యంగా మధ్యాహ్నానికి కొద్దిసేపటి ముందు శివలింగ దర్శనం అత్యంత శుభప్రదమని శాస్త్రాలు పేర్కొంటాయి. సూర్యోదయానికి ముందు 20 నిమిషాలు, సూర్యాస్తమయం అనంతరం 20 నిమిషాల కాలాన్ని ప్రదోషకాలంగా భావిస్తారు. ఈ సమయంలో శివదర్శనం, శివారాధన, శివపూజ, శివాభిషేకం, శివనామ జపం చేయడం విశేష ఫలప్రదమని ఆధ్యాత్మిక విశ్వాసం. శివలింగం శివుని చైతన్య స్వరూపానికి ప్రతీక. శివలింగం పీఠం లేదా పానవట్టం అమ్మవారి స్వరూపంగా భావించబడుతుంది. పానవట్టంతో కూడిన శివలింగం పార్వతీ పరమేశ్వరుల ఐక్యరూపంగా పూజించబడుతుంది. పితృకార్యాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు 20. పితృకార్యాలకు ఏ సమయంలోని తిథిని పరిగణనలోకి తీసుకోవాలి? దేవకార్యాలు, పండుగలు నిర్వహించేటప్పుడు సూర్యోదయ సమయంలో ఉన్న తిథికి ప్రాధాన్యత ఇస్తారని శాస్త్ర సంప్రదాయం చెబుతుంది. అయితే పితృకార్యాల విషయంలో మధ్యాహ్న సమయంలో ఉన్న తిథిని ముఖ్యంగా పరిగణనలోకి తీసుకుంటారు.

21. దర్భకు ఇంతటి పవిత్రత ఎందుకు వచ్చింది?

దర్భ అడుగుభాగంలో బ్రహ్మ, మధ్యభాగంలో నారాయణుడు, చివరి భాగంలో శివుడు కొలువై ఉంటారని శాస్త్ర విశ్వాసం. శ్రీమహావిష్ణువు రోమాల నుంచి దర్భ ఉద్భవించిందని పురాణ సంప్రదాయం చెబుతుంది. అందువల్ల దర్భకు అత్యంత పవిత్రమైన స్థానం లభించింది. పితృకార్యాలు, దేవకార్యాలు వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో దర్భను ఉపయోగిస్తారు.

22. నువ్వులు పవిత్రమైనవిగా ఎందుకు భావిస్తారు?

పితృకార్యాలు నిర్వహించే ప్రదేశంలో నువ్వులను చల్లడం ద్వారా దైత్యులు, దానవులు, అసురులు అక్కడికి రారని శాస్త్ర విశ్వాసం. శ్రీమహావిష్ణువు స్వేదజలం నుంచి నువ్వులు ఉద్భవించాయని పురాణ సంప్రదాయం చెబుతుంది. అందుకే పితృకార్యాల్లో నువ్వులకు విశిష్టమైన ప్రాధాన్యత ఉంది.

23. మరణం ఆసన్నమైన వారికి సద్గతి కలగడానికి ఏవి తోడ్పడతాయి?

మరణం సమీపించిన సమయంలో వారికి దుర్గతి కలగకుండా హరిసన్నిధికి చేర్చేందుకు తులసి, హరినామ స్మరణ, గురుభక్తి, గంగాజలం ముఖ్యమైనవిగా శాస్త్ర సంప్రదాయంలో పేర్కొంటారు.

24. మరణం ఆసన్నమైన వారి ఎదుట ఏ దానం చేయడం శ్రేయస్కరం?

మరణం ఆసన్నమైన వారి ఎదుట గంగాజలంతో కూడిన పాత్ర, గొడుగు, చెప్పుల జత, సాలగ్రామంతో కూడిన స్వయంపాకం వంటి దానాలు చేయడం పుణ్యప్రదమని శాస్త్ర సంప్రదాయం చెబుతుంది. వీటిని భక్తి, విశ్వాసంతో చేయడం ద్వారా పితృదేవతలకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తారు. పితృదేవతా స్తోత్రం మహాలయ పక్షాలు, పితృపక్షాల సందర్భంగా పితృదేవతలను స్మరించుకుంటూ పితృదేవతా స్తోత్రాన్ని భక్తిశ్రద్ధలతో పఠించడం శ్రేయస్కరం. పితృదేవతలను స్మరించడం, వారి ఆశీస్సులు కోరుకోవడం మన సంప్రదాయంలో విశిష్టమైన ఆధ్యాత్మిక ఆచారం. పితృదేవతలను స్మరించుకుందాం --- వారి ఆశీస్సులను పొందుదాం.

ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు.. అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

మొదటిపేజీ తరువాయి – ప్రస్థానంలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు, ప్రధానమంత్రిగా కొనసాగుతూ.. ప్రభుత్వ అధినేతగా నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. పాతికేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన అతికొద్ది మంది ప్రపంచ నేతల జాబితాలో ఆయన స్థానం సంపాదించారు. భారతదేశంలో, ఎన్నికైన ప్రభుత్వానికి అధిపతిగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డును మోదీ ఇప్పటికే అధిగమించారు. గతంలో ఈ రికార్డు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత అయిన చామ్లింగ్ డిసెంబర్ 1994 నుంచి మే 2019 వరకు మొత్తం 24 సంవత్సరాల 165 రోజుల పాటు సీఎంగా పనిచేశారు. దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒడిశాకు చెందిన నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతిబసు కూడా ఉన్నారు. బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు 24 సంవత్సరాల 99 రోజుల పాటు సీఎంగా సేవలందించారు. ఆయన తన స్వచ్ఛమైన ఇమేజ్, విపత్తు నిర్వహణ సామర్థ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక, సీపీఎం నేత జ్యోతిబసు జూన్ 1977 నుంచి నవంబర్ 2000 వరకు 23 సంవత్సరాల 137 రోజుల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో అమలు చేసిన భూ సంస్కరణలు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. అంతర్జాతీయంగా చూస్తే, సింగపూర్ తొలి ప్రధాని లీ క్వాన్ యూ 1959 నుంచి 1990 వరకు ఏకంగా 31 ఏళ్లు నిరంతరాయంగా అధికారంలో ఉన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో సుదీర్ఘ పాలనకు ఆయనను ఒక ఆధునిక కొలమానంగా పరిగణిస్తారు. ఆయన నాయకత్వంలో సింగపూర్ పేదరికం నుంచి ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో ఒకటిగా ఎదిగింది. కంబోడియాలో హున్ సేన్ 1985 నుంచి 2023 వరకు ప్రధానిగా పనిచేసి, ఆధునిక ప్రపంచంలో ఎక్కువ కాలం పనిచేసిన నేతల్లో ఒకరిగా నిలిచారు. మలేషియాలో మహతీర్ మొహమ్మద్ రెండు పర్యాయాల్లో కలిపి 24 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత పోటీతత్వ ప్రజాస్వామ్యంలో వరుస ఎన్నికల విజయాలతో ఈ 25 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం మోదీ విషయంలో ఒక ప్రత్యేకతగా నిలుస్తోంది. "వికసిత భారత్" లక్ష్యంతో ఆయన ప్రస్థానం ఇంకా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న అనేక మంది నేతలు వివాదాస్పద పాలకులుగా ముద్రపడగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికవుతూ మోదీ ఈ ఘనత సాధించడం గమనార్హం.

గృహ వినియోగదారులకు 24 గంటలూ నిరంతర విద్యుత్

మొదటిపేజీ తరువాయి – లేకుండా నిరంతర సరఫరా అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి, అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఇదే సమయంలో రాష్ట్రంలో పీక్ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గి, జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందన్నారు. డిమాండ్ పెరుగుదల, జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గుదల కలిపి సుమారు 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ విద్యుత్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్నాయని వివరించారు.

జలవిద్యుత్ కేంద్రాలన్నీ ఉత్పత్తికి సిద్ధం

రాష్ట్రంలోని అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో యంత్రాలు, యూనిట్లు పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత

లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు, ఎండల తీవ్రత ఇందుకు ప్రధాన కారణాలన్నారు. "ఎన్ని సవాళ్లు ఎదురైనా గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం. ప్రజలు విద్యుత్ సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని డిప్యూటీ సీఎం తెలిపారు. రాత్రి వేళల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా అధిగమిస్తున్నామని చెప్పారు. కర్ణాటకలో పీక్ విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లు ఉండగా తెలంగాణలోనూ ప్రస్తుతం అదే స్థాయికి చేరిందని, ఆంధ్రప్రదేశ్‌లో పీక్ డిమాండ్ సుమారు 12 వేల మెగావాట్లుగా ఉందని పేర్కొన్నారు.

నీటిని పొదుపుగా వినియోగించాలి

రాబోయే రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. తదుపరి వర్షాకాలం వరకు అందుబాటులో ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిన పరిస్థితుల్లోనూ నిరంతర విద్యుత్ సరఫరా కోసం శ్రమిస్తున్న జెన్‌కోతో పాటు విద్యుత్ సంస్థల సిబ్బందిని డిప్యూటీ సీఎం అభినందించారు.

27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించిన సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అలాగే రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున కేటాయించి, అత్యాధునిక సదుపాయాలతో పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

ఓటును కాపాడండి.. దేశాన్ని కాపాడండి

మొదటిపేజీ తరువాయి – ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని పెద్ద సంఖ్యలో ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత విలువైన హక్కు అని, ఓటు హక్కును కాపాడుకోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమేనని మంత్రి అన్నారు. ఎన్నికల జాబితాల్లో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా పారదర్శకమైన ప్రక్రియ ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల మార్పులు, తొలగింపుల విషయంలో ప్రజలకు పూర్తి స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ నాయకులు పొద్దున లేవగానే దేవుడి పేరు చెప్పడం, మతాల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మంత్రి విమర్శించారు. మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు స్వస్తి పలకాలని అన్నారు. దేశ ప్రజలందరినీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లే రాజకీయాలు అవసరమని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును ఎవరైనా ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తే ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. యువత, విద్యార్థులు, ప్రజాసంఘాలు ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలని, ప్రజల ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడతాయని మంత్రి తెలిపారు. "ఓటును కాపాడండి.. దేశాన్ని కాపాడండి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రపక్షాల నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

27 లక్షల మంది విద్యార్థులకు వేడివేడి అల్పాహారం

మొదటిపేజీ తరువాయి – రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఉచితంగా కాకుండా రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడిగా చూడాలని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

1,020 పాఠశాలలు.. 60 వేల మంది విద్యార్థులు

మునగాలలో నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరులుగా ఎదుగుతారని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి, నాణ్యమైన విద్యను అభ్యసిస్తే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పాదకత పెరిగి జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని పేర్కొన్నారు.

సంక్షేమం ఉచితం కాదు.. పెట్టుబడే

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఉచితాలుగా చూడటంజూ సరికాదని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల కోసం ప్రభుత్వం చేస్తున్న ఖర్చు అంతిమంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే పెట్టుబడేనని పేర్కొన్నారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాల లక్ష్యం పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమేనన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదపడతాయని వివరించారు.

బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్తు లేదు

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చేస్తున్న ప్రకటనలపై స్పందించిన భట్టి విక్రమార్క.. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. "ఇందిరమ్మ ఇళ్లను ఆపడానికి వస్తారా? సన్నబియ్యం పంపిణీ నిలిపివేయడానికి వస్తారా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఆపడానికి వస్తారా? మహిళలకు వడ్డీలేని రుణాలను నిలిపివేయడానికి వస్తారా? పేద విద్యార్థులకు అందుతున్న ఆర్థిక సాయాన్ని ఆపడానికి వస్తారా?" అని ప్రశ్నించారు.ప్రజలు అమాయకులు కాదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని పేర్కొంటూ "బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు" అని వ్యాఖ్యానించారు.

నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5

లక్షల ఆర్థిక భద్రత కల్పించేలా పథకాన్ని రూపొందిస్తున్నట్లు వివరించారు.

రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో, ఒకే కుటుంబంలా చదువుకునేలా వీటిని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ మీడియం విద్యతో పాటు క్రీడలు, స్టేడియం తదితర అత్యాధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు.

ప్రజలే మా కుటుంబం

కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తమ కుటుంబమనే భావనతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పనిచేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారాన్ని ప్రదర్శించేందుకు కాకుండా ప్రజలు అప్పగించిన బాధ్యతను నెరవేర్చేందుకు పనిచేయాలని పేర్కొన్నారు. ఆ దిశగా ఉత్తమ్ దంపతులు ప్రజలకు సేవ చేస్తున్నారని అభినందించారు. మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన ప్రాంతం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్వాగతం పలికారు.

ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

మొదటిపేజీ తరువాయి – మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వేగంగా పూర్తి చేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్దేశించామని అయితే ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తామని చెప్పామని వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సహచర మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద గౌడ్, పలువురు లబ్దిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ టవర్స్ ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి, 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే

వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే సూచనలు చేసినట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని

సూచించారు. మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను కేవలం హామీగా కాకుండా, కార్యరూపంలోకి తీసుకువస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రటరీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు

రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు. రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

షార్ట్ సర్క్యూట్ తలిగిన బాలుడిని ఆదుకుందామా

ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేద్దామా..?

బాలుడుని ఆదుకునేందుకు పార్టీ కండువాలు అవసరమా...?

నిలదీసిన కాంగ్రెస్ సీనియర్ నేత కార్తీక్.. సీఎంపై ఆరోపణలు ఎందుకు...

నిలువుటద్దం అక్టోబర్ 7 శేరిలింగంపల్లి ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపి రెడ్డి కాలనీ మండల ప్రజాపరిషత్తు పాఠశాల ఆవరణ బయట ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు గడ్డప్ప(6) సంవత్సరాల బాలుడు షార్ట్ సర్క్యూట్ తో గాయాలయ్యాయి. అది గుర్తించిన బాలుడి తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం మదినగూడ లోని ప్రాణం ఆసుపత్రిలో చేర్పించారు. సంఘటనను గమనించిన బిఆర్ఎస్ శేరిలింగంపల్లి నాయకుడు రవి యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం పాపిరెడ్డి కాలనీలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో నిరసన చేపట్టారు. ఈ నిద్ర వస్తుంది అట్లా 30 మంది మహిళలు సంఘీభావం తెలిపారు. షార్ట్ సర్క్యూట్ కు దెబ్బతిన్న బాలుడు గిడ్డప్ప ఆరోగ్యం బాగుపడేందుకు ఆస్పత్రి ఖర్చులు చెల్లించాలని. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో సమస్యను సద్దుమణిగించడానికి వచ్చిన ఎంఈఓ వెంకటయ్య తక్షణమే చర్య తీసుకుంటానని హామీ ఇవ్వడమే కాకుండా పాపి రెడ్డి కాలనీ హెడ్మాస్టర్ ను సస్పెండ్ చేయడానికి ఆదేశాలు జారీ చేశామన్నారు. అన్ని విధాల బాలుడిని ఆదుకుంటామని ఎంఈఓ హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. ఇదే అతనుగా భావించిన కొంతమంది బిఆర్ఎస్ శ్రేణులు. సీనియర్ నేత కార్తీక్ సంఘటన గురించి తమ వంతు చర్యగా బాధితుని ఆదుకుంటామన్నారు. ఏకధాటిగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్తీక్ పై కుస్తీలకు దిగడంతో చందానగర్ పోలీసులు ఏటువంటి రక్షణ కల్పించలేకపోయారు. బాలుడి విషయాన్ని రాజకీయం చేయడానికి బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సీనియర్ కాంగ్రెస్ నాయకుడిపై నీచంగా ప్రవర్తించడం సిగ్గుచేటుగా ఉందని కార్తీక్ ఆరోపించారు,ఈ గొడవలు రెండు వర్గాల మధ్య గొడవ లేకుండా సద్దుమణిగించడానికి కృషి చేసిన ఫలితం లేకపోయింది. కాంగ్రెస్ పార్టీ నేత కార్తీక్ ను పక్కకు పిలిచి సమస్యను తెలుపమని చెప్పగా ఐఎన్ బి టి.వి ఛానల్ తో మాట్లాడారు. కండువాలు కప్పుకొని పాఠశాలలో రాజకీయం చేయవద్దని. అనవసరంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని తరముకు పోతాం కొడతాం అనే బూతు మాటలు తిట్టవద్దని కార్తీక్ నిలదీయడంతో అతడి పైకి విరుచుకుపడ్డ సంఘటనలు విజువల్స్ లో రికార్డ్ అయ్యాయి. విచ్చలవిడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తరిమి కొడతామనే మాటలు బి ఆర్ఎస్కు ఆరోపణలు తగదని భావించాడు. పాపిరెడ్డి కాలనీ పాఠశాల ఉపాధ్యాయులను బదిలీ చేసి నూతన సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉంది. లేనిపక్షంలో ఇదే గొడవలు జరిగే అవకాశం ఉన్నాయి.

ప్రతి నిరసనలు ముఖ్యమంత్రి ఆరోపణలేనా..?

నియోజకవర్గంలో ఎక్కడ నిరసనలు చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతు మాటలు తిట్టడం.కెసిఆర్ తెలంగాణ జాతిపిత. అని చెప్పడం ఎంతవరకు సమంజసమని కార్తీక్ దుయ్యబట్టారు.

గిడ్డప్ప ఆరోగ్య పరిస్థితి గురించి నిరసన చేపట్టారా రాజకీయం చేశారా...

బాలుడు గిడ్డప్ప ఆరోగ్యం బాగు చేయాలనుకునే వాళ్ళు కండువాలు వేసుకొని పార్టీ జిందాబాద్ లు కొట్టడం. ముఖ్యమంత్రి డౌన్ డౌన్. ఇలాంటి నిరసనలు చేపడతారా అనే ప్రశ్న పబ్లిక్ లో తలెత్తింది.ప్రజా సమస్యలను పరిష్కరించాలనుకునేవారు జిహెచ్ఎంసి ఎమ్మార్వో కలెక్టర్ కార్యాలయాల దగ్గర వెళ్లి నిరసనలు చేపట్టాలని. గల్లీలలో నిరసనలు చేపట్టి పురాణపుల్ లో పేదల ఇల్లు కూలకొట్టాడు. అక్రమాంగా సంపాదించాడు. అనే ఆరోపణలు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని అనడం సమంజసమా. ఇలాంటి ఆరోపణలు చేసిన రావి యాదవ్ పై శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ జగదీశ్వర్ గౌడ్. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

ప్రభుత్వ స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించడం సమంజసమా..?

మారబోయిన రవి యాదవ్ సూటి ప్రశ్న..

సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం..

నిలువుటద్దం అక్టోబర్ 7 శేరిలింగంపల్లి ప్రతినిధి: శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీ పీజేఆర్ తన తండ్రి పేరుతో స్థాపించిన నాటి నుంచి ఎంతోమంది ప్రముఖ నాయకులు ఈ ప్రాంతానికి వచ్చారని రవి యాదవ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ స్థలాలలో వ్యక్తిగతంగా ఎవరి విగ్రహాలనూ ఏర్పాటు చేసిన సందర్భాలు లేవని. సురభి కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం ప్రభుత్వ ఆధీనంలో ఉందని సూచించారు. ఈ నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తన భార్య విగ్రహాన్ని పాఠశాల స్థలంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఉద్యమకారుడు కానప్పుడు, ప్రభుత్వ భూమిలో ఆయన విగ్రహాన్ని భార్య విగ్రహాన్ని ఎలా నిర్మించగలరని ఆరోపించారు. ఆమె దేశం కోసం రాష్ట్రం కోసం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధురాలా అని ప్రశ్నించారు ? అలా కాకపోతే ప్రభుత్వ పాఠశాల స్థలంలో ఆమె విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఏ ప్రాతిపదికన అనుమతి ఇచ్చారు? ప్రజా సేవకు గుర్తింపుగా విగ్రహాలు ఏర్పాటు చేయడంపై నిబంధనలు, ప్రభుత్వ అనుమతులు, సంబంధిత అధికారిక నిర్ణయాలు ఏమిటో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని రవి యాదవ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూమి ప్రజల అవసరాల కోసం ఉండాలని ఇప్పటికే పాఠశాల స్థలాన్ని విచ్చలవిడిగా కబ్జాలు చేశారని దుయ్యబట్టారు. వ్యక్తిగత స్థలంలో విగ్రహం ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ప్రైవేట్ స్థలంలో, చట్టబద్ధమైన అనుమతులతో ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించకూడదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విగ్రహం ఏర్పాటుకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారు? ఈ ఏర్పాటుకు ఎవరు మద్దతు ఇస్తున్నారు? ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం స్థానిక ప్రజల ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలి. మారబోయిన రవి యాదవ్ డిమాండ్ 24 గంటల్లోపు సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే విగ్రహం ఏర్పాటును నిలిపివేసి తగిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఈ అంశాన్ని సంబంధిత అధికారులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం దృష్టికి అధికారికంగా తీసుకెళ్లి, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం తదుపరి చర్యలు చేపడతామని రవి యాదవ్ తెలిపారు. అలాగే ప్రభుత్వ నిబంధన మేరకు ప్రభుత్వ స్థలాలు 22ఏ చట్టం కిందికి వస్తుందని ఇందులో ఇప్పటికే అక్రమ నిర్మాణాలు చేశారని. ఇలాంటి పనులు చేయకూడదని సూచించారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇంట్లో ఇవ్వాలని అలాంటి కార్యక్రమాలను పక్కనపెట్టి తన సొంత ప్రయోజనాల కోసం ప్రభుత్వ స్థలాన్ని ఏర్పాటు చేయడం అడ్డుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

సమస్యలకు ప్రాధాన్యత.. అభివృద్ధి పనులకు వేగం

వన్ డే వన్ వార్డ్ సమీక్షలో ఆల్విన్ కాలనీ సమస్యలపై చర్చ.........

ఆల్విన్ కాలనీ, అక్టోబర్ 7 (నిలువుటద్దం ప్రతినిధి): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేజ్--1లో ఉన్న సాయి కళ్యాణ మండపంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో 'వన్ డే వన్ వార్డ్' సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని, డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జవీజ పలు విభాగాల అధికారులతో కలిసి స్థానిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ 'వన్ డే వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జవీజ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడం ద్వారా స్థానిక సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఏర్పడిందని తెలిపారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తూ, కాలనీలలో రోడ్లపై, నాలాల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత జవీజ అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులపై ఉందన్నారు. పారిశుద్ధ్య సమస్యలను నివారించేందుకు ప్రజలను భాగస్వాములను చేస్తూ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో జవీజ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, జలమండలి అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లకు చెందిన జ్యోతి కిరణ్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

తెలంగాణ ఉద్యమకారురాలుగా, న్యాయం కోసం పోరాటం చేసే జ్యోతి కిరణ్

సిరిసిల్లకు చెందిన జ్యోతి కిరణ్ కు ఎమ్మెల్సీ ఇస్తే పద్మశాలిలకు వెళుతుంది

జన అధికార సమితి అధ్యక్షులు చేరాలా నారాయణ

అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసే కళాత్మకత హృదయం ఉన్నా రాజకీయంగా మాత్రం వెనకబడి ఉండటం దురదృష్టకరం. అద్భుత కళాఖండాలు తయారు చేసే సిరిసిల్ల ప్రాంత పద్మశాలిలకు రాజకీయంగా న్యాయం జరగాల్సి ఉంది. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ప్రముఖ న్యాయవాది సిరిసిల్ల కు చెందిన జ్యోతి కిరణ్ కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని జన అధికార సమితి అధ్యక్షుడు చేరాల నారాయణ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సిరిసిల్ల ప్రాంతానికి చెందిన ఎంతో మంది ఉద్యమంలో పాల్గొన్నారు. అయితే ఉద్యమకారులకు సిరిసిల్లా ప్రాంతంలో రాజకీయంగా తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా పద్మశాలి కులానికి రాజకీయాలలో తీరని అన్యాయం జరిగిందని త్వరలోనే పద్మశాలి కులానికి చెందిన వ్యక్తికి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని ప్రకటించడం అభినందనీయమని అన్నారు. సిరిసిల్ల జ్యోతి కిరణ్ న్యాయ వాదిగా సుదీర్ఘ అనుభవం కలిగి బలి విడత తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఎంతోమంది ఉద్యమకారులకు ఆదర్శ నాయకురాలిగా నిలిచిందన్నారు. బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటాలు చేస్తూ వారికి జరిగిన అన్యాయంపై కోర్టులో కేసులు వేసి న్యాయం చేసే విధంగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్లలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ ఇంతవరకు ఆ ప్రాంతానికి పద్మశాలీలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పద్మశాలి కులానికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ప్రకటించడం అది సిరిసిల్లకే కేటాయిస్తే అందులో ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన జ్యోతి కిరణ్ కు ఎమ్మెల్సీ పదవి ఇస్తే ఉద్యమకారుల్లో మరింత నమ్మకం కలుగుతుందని స్పష్టం చేశారు.

గౌడ సంఘంలో కొత్త బాధ్యతలు.. నూతన ప్రతినిధులకు నియామక పత్రాలు

సంఘం బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలి: తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నాయకత్వం.......

హైదరాబాద్, అక్టోబర్ 7 (నిలువుటద్దం ప్రతినిధి): తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన వివిధ డివిజన్లు, విభాగాల ప్రతినిధులకు నియామక పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పరుచూరి సురేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం జాతీయ అధ్యక్షులు గట్టు రామచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ప్రతినిధులకు గట్టు రామచంద్రరావు నియామక పత్రాలను అందజేశారు. సంఘం కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడంతో పాటు, గౌడ సామాజిక వర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నాయకులు, ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ జ్యోతి గౌడ్ విశేషంగా పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతినిధులు తమ పరిధిలో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నాయకులు సూచించారు.

నూతనంగా నియమితులైన ప్రతినిధులు
మొగులగాని సరిత గౌడ్ -- కళాకారుల విభాగం హైదరాబాద్ కన్వీనర్
కుర్ర కృష్ణవేణి గౌడ్ -- బహుదూర్‌పల్లి డివిజన్ అధ్యక్షురాలు
చెలిమిన స్వరూప గౌడ్ -- బహుదూర్‌పల్లి డివిజన్ జనరల్ సెక్రటరీ
రావుల మంజుల గౌడ్ -- బహుదూర్‌పల్లి డివిజన్ ఉపాధ్యక్షురాలు
మొగుదాల అరుణ్ గౌడ్ -- వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు
ముత్తగోని మహేష్ గౌడ్ -- రామ్‌గోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు
ఉప్పాల సాయికుమార్ గౌడ్ -- నిజాంపేట్ డివిజన్ అధ్యక్షుడు
దేవర్ల కవిందర్ గౌడ్ -- నెక్నంపూర్ డివిజన్ అధ్యక్షుడు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులందరికీ తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నాయకత్వం తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధి, గౌడ సామాజిక వర్గ సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని నూతన ప్రతినిధులు పేర్కొన్నారు.

పరుచూరి సురేష్ గౌడ్
గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు
తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం

సేవా జ్యోతి యాత్రలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి

సంగారెడ్డి, అక్టోబర్ 7 నిలువుటద్దం ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిర్వహించిన సేవా జ్యోతి యాత్రలో బీజేపీ సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అందిస్తున్న సహకారం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మోదీ అభిమానులతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని వీక్షించారు. 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం లక్ష్యంగా దేశాన్ని స్వావలంబన దిశగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన లక్ష్యాలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వర్ దేశ్‌పాండే, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడం ఒక్కసారి రేకుల షెడ్లు.. బిల్డింగులపై చర్య తీసుకోండి

ప్రతిరోజు వార్త కథనాలు చూస్తున్నారుగా మేడం...

శేరిలింగంపల్లిలో ఫీట్ భూమి లేకుండా చేస్తున్నారు...

పర్యవేక్షణ డెమోలేషన్ అవసరం..

నిలువుటద్దం అక్టోబర్ 7 హైదరాబాద్ ప్రతినిధి: సైబరాబాద్ సిఎంసీ కమిషనర్ సృజన అక్రమ షెడ్లు. అంతులేని నిర్మాణాలు పేకామేడల్లా నిర్మాణాల జరుగుతున్న అధికారుల భయం లేకుండా పోయింది. ఇలాంటి వారికి మీరే బుద్ధి చెప్పాలని తెలంగాణ ప్రజలు మిమ్మల్ని కోరుకుంటున్నారు. గతంలో పనిచేసిన జోనల్ కమిషనర్లు ఇలాంటి అక్రమ షెడ్లు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేదని. మీరు వచ్చిన తర్వాత అక్రమ నిర్మాణం. యాజమానులు బిల్డర్లలో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు చేసిన విషయం తెలిసిందే. కానీ అంతర్గతంగా మజీద్ బండ పరిధిలోని ప్రభుపాద. మియాపూర్. కొండాపూర్. మాదాపూర్ సిజేఆర్ స్కూల్ పక్కన. అక్రమ నిర్మాణాలు మీరు లెక్క పెట్టలేనన్ని దర్శనమిస్తుంటాయి. పేరుకే మాదాపూర్ అక్రమాలకు మాదాపూర్ తండా. తాండాను ఒక్కసారి ఆకస్మికంగా తనిఖీ చేయండి మేడం. ఒక జర్నలిస్టుగా తెలంగాణ ప్రజల కోరిక మేరకు మీరు ఆకస్మిక తనిఖీలు చేసినప్పుడే ఇలాంటి అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా ఒక్కొక్కటి బయటికి వస్తాయి. అవసరమైతే యాజమానులు. బిల్డర్ల ఫోన్ నెంబర్లు మీ వాట్సాప్ కు పంపడం జరుగుతుంది.

ఇలాగే కొనసాగితే జానెడు భూమి దొరకడం గగనం.. ఇలాంటి పరిస్థితులు దాపురిస్తాయని. యజమానులు బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మీకు సంపూర్ణ బాధ్యతలు ఇచ్చిన విషయం తెలంగాణ ప్రజలకు తెలిసిందే. అయినా శేరిలింగంపల్లి. చందానగర్. మాదాపూర్ డివిజన్ జిహెచ్ఎంసి చైర్మెన్లు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది మీకు తెలియకుండా విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నట్లు సమాచారం. కొంతమంది మధ్యవర్తులు రాజకీయ నేతలు అక్రమ కట్టడాలలో ప్రమేయం ఉన్నట్లు మీడియా దృష్టికి వచ్చింది. అయిన అక్రమ కట్టడాల సిఎంసి కమిషనర్ సృజన తెహల్కా పవర్ విజ్ఞప్తి మేరకు అక్రమ కట్టడాలు. భవనాలు షెడ్లపై ప్రత్యేకంగా ఉంచాలని కోరుతున్నాము

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సేవలు భేష్

- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ. శివ్ ప్రతాప్ శుక్లా వెల్లడి
- ఘనంగా డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్నాతకోత్సవం
- ప్రముఖ సినీ దర్శకుడు, ప్రఖ్యాత కవి, నటులు శ్రీ. బి. నర్సింగ్ రావుకు గౌరవ డాక్టరేట్
- డిజిటల్ సాంకేతిక అవకాశాలతో సామాజిక లక్ష్యం సాధ్యం : వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి
- దూర విద్యతో ఉన్నత విద్యలో సమగ్ర మార్పులు: న్యాక్ పూర్వ డైరెక్టర్ ప్రొ. వి ఎస్ ప్రసాద్
- 23 మంది పరిశోధక విద్యార్థులకు పిహెచ్.డి, ఎం.ఫిల్ డిగ్రీ ప్రదానం
- 38 బంగారు పతకాల అందజేత
- శ్రీ ఆశ్రిత కు మూడు బంగారు పతకాలు
- రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీ ఎన్. సురేష్ కి ఓ బంగారు పతకం, బుక్ ప్రైజ్

హైదరాబాద్, అక్టోబర్ 7: విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడం, డిజిటల్ విద్య పై ఉన్నత విద్యాసంస్థలు దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ. శివ్ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. బుధవారం యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన 27వ స్నాతకోత్సవానికి ఆయన ఛాన్సలర్ హోదాలో హాజరై విద్యార్థులకు ఎం.ఫిల్, పీహెచ్.డీ పట్టాలు, బంగారు పతకాలు, బుక్ ప్రైజ్ లను ప్రదానం చేసారు. ప్రముఖ సినీ దర్శకుడు, ప్రఖ్యాత కవి, నటులు శ్రీ. బి. నర్సింగ్ రావుకు గౌరవ డాక్టరేట్ పట్టాను గవర్నర్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ గ్రామీణ, మారుమూల, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందిస్తున్న సేవలను, వారి అభ్యున్నతికి ఆ యూనివర్సిటీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఉన్నత విద్య వ్యాప్తికి, ఉన్నత విద్యలో రాష్ట్ర స్థూల నమోదు నిష్పత్తికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఘణనీయంగా దోహదపడుతోందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 25 లక్షలకు పైగా విద్యార్థులకు విద్యావకాశాలను కల్పించిందని అన్నారు. సమాజంలో వెనకబడిన వర్గాల అభ్యున్నతికి, నిరుపేదలకు, వెనకబాటుకు గురైన గిరిజన తెగలకు "సమత" స్కీం కింద ఉచిత విద్యను ప్రవేశపెట్టి వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు అని పేర్కొన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవలంభిస్తున్న విధానాలు జాతీయ విద్యా విధానం - 2020 స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోందని శివ్ ప్రతాప్ శుక్లా వివరించారు. ఈ యూనివర్సిటీ నుంచి పట్టభద్రులైన వారిలో సగానికి పైగా మహిళలే ఉన్నారని, "బేటీ బచావో బేటీ పడావో" లో భాగమేనని పేర్కొన్నారు. కుటుంభంలో ఒక మహిళ విద్యా వంతురాలు అయితే ఆ మహిళ ఆ కుటుంభాన్ని అభివృద్ధివైపు పయనించేలా ముందుకు తీసుకెల్లుతుందని గవర్నర్ వెల్లడించారు. వేగవంతమైన సాంకేతిక, ఆర్థిక మార్పులను ప్రస్తావిస్తూ పరిశ్రమలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ , రోబోటిక్స్ ఆటోమేషన్, డిజిటల్ టెక్నాలజీలు మార్కెట్ అవసరాలను మారుస్తున్నాయని, కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నాయన్నారు. ఐ. టి. లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ దూసుకెళ్తోందని చెప్పారు. పకృతి పరిరక్షణ యూనివర్సిటీ లో ప్లాస్టిక్ వాడకం నిషేధించడం అభినందించాల్సిన విషయం అన్నారు. అదే విధంగా యువత కూడా నిశాముక్త్ భారత్ వైపు అడుగు వేస్తూ వికసిత్ భారత్ లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత దేశాన్ని నిర్మించాలని దాని కోసం అందరూ ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్యను మరింత అందుబాటులోకి, సరళంగా, ఆసక్తికరంగా, అభ్యాసకుడి-కేంద్రీకృతంగా మార్చడానికి సాంకేతికతను ఉపయోగించాలని, సాంప్రదాయ దూర విద్యా విధానాన్ని దాటి డా. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిజిటల్ విశ్వవిద్యాలయం వైపు పయనిస్తోందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రముఖ సినీ దర్శకుడు, కవి శ్రీ. బి. నర్సింగ్ రావుకు గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నందుకు ఆయనను గవర్నర్ అభినందించారు. నర్సింగ్ రావు ఒక విశిష్ట చలనచిత్ర దర్శకుడని, అతని కృషి తెలంగాణ సంస్కృతి, ప్రజలు, సామాజిక వాస్తవాలను విస్తృత జాతీయ, అంతర్జాతీయ దృష్టికి తీసుకెళ్ళడానికి ఆయన చేసిన కృషిని ప్రశంసించారు. పట్టభద్రులను ఉద్దేశించి గవర్నర్ శుక్లా ప్రసంగిస్తూ డిగ్రీలను ఒక కొత్త ప్రయాణానికి నాందిగా భావించాలని కోరారు. లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, క్రమశిక్షణతో పనిచేయాలని, నిరంతరం నేర్చుకుంటూ ఉండాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారాలని, సమాజానికి సేవ చేయాలని సలహా ఇచ్చారు. విద్యకు నిజమైన కొలమానం కేవలం వ్యక్తిగత విజయం కాదని, సమాజానికి చేసిన సేవ అని అన్నారు. "వికసిత భారత్- 2047" లక్ష్యానికి అనుగుణంగా ఉన్నత విద్యావంతులు కృషి చేయాలని సూచించారు. పట్టభద్రులైన విద్యార్థులను, గోల్డ్ మెడల్ విజేతలను, అవార్డు గ్రహీతలను వారి కుటుంబాలను గవర్నర్ అభినందించారు.

డిజిటల్ విద్యతో సామాజిక లక్ష్యం వైపు పయనం : వైస్-ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి

డిజిటల్ సాంకేతిక అవకాశాలతో సామాజిక లక్ష్యాన్ని మిళితం చేసి సమ్మిళితత్వం, నాణ్యత, ఉపాధి అవకాశాలు అందించే విద్యా కార్యక్రమాలను ప్రవేశపెట్టామని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఏఓయూ) వైస్-ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ 27వ స్నాతకోత్సవంలో అధ్యక్షోపన్యాసం చేసారు. గత ఏడాదిగా సాధించిన ప్రగతి.. భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని పేర్కొన్నారు. బోధి, డిజిటల్ కంటెంట్, మూల్యాంకనం, అభ్యాసకుల సేవ, డిజిటల్ సర్టిఫికేషన్లను ఏకీకృతం చేస్తూ సమగ్ర ఓపెన్ డిజిటల్ విశ్వవిద్యాలయంగా పరివర్తనం చెందుతోందని ఆయన వెల్లడించారు. బీఆర్ఏఓయూ సుస్థిర విద్యా విభాగాలను బలోపేతం చేస్తూనే, అభివృద్ధి చెందుతున్న రంగాలలో నూతన విద్యా కార్యక్రమాలను ప్రవేశపెడుతుందన్నారు. విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి, నైపుణ్య సామర్థ్యాలు, ఇంటర్న్‌షిప్లు, అప్రెంటిస్షిప్లు వంటి అవకాశాలను అందిస్తుందని వివరించారు. డిజిటల్ పరివర్తన కొత్త డిజిటల్ అంతరాన్ని సృష్టించకూడదని ప్రొ. ఘంటా చక్రపాణి నొక్కి చెప్పారు. గ్రామీణ విద్యార్థులు, మహిళలు, దివ్యాంగులు, ట్రాన్స్జెండర్ విద్యార్థులు, గిరిజన వర్గాలు, డిఫెన్స్ కుటుంబాలు, ఇతర వెనుకబడిన వర్గాలకు అందుబాటులో విశ్వవిద్యాలయ వ్యవస్థలు ఉండాలని పేర్కొన్నారు. విద్యా విస్తరణ ఎల్లప్పుడూ పటిష్టమైన నాణ్యత తో ఉండాలని సూచించారు. ఓపెన్, డిస్టెన్స్ , డిజిటల్ విద్యపై

పరిశోధనకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక బలమైన కేంద్రంగా ఆవిర్భవించి, విస్తృత రంగానికి జ్ఞానాన్ని అందిస్తుందని తెలిపారు. కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (జూూ)తో విశ్వవిద్యాలయం భాగస్వామ్యం, అసోసియేషన్ ఆఫ్ ఏషియన్ ఓపెన్ యూనివర్సిటీస్ (ూూూఖ)తో అనుసంధానం, ఓపెన్, డిజిటల్ లెర్నింగ్పై ప్రపంచ చర్చలలో మరింత చురుకుగా పాల్గొనడానికి అవకాశాలను కల్పిస్తోందని చెప్పారు. ఓపెన్ యూనివర్సిటీకి అసలైన కొలమానం భవనాలు లేదంటే అందించిన డిగ్రీల సంఖ్య కాదని, ఎంత మంది జీవితాలను మెరుగుపరుచమనేదే అసలైన కొలమానమని ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. గత 45 ఏళ్లుగా విద్యా సూత్రాలకు కట్టుబడి సామాజిక లక్ష్యాన్ని డిజిటల్ టెక్నాలజీ అందించే అవకాశాలతో ఈ విశ్వవిద్యాలయం ముందుకు వెల్లుతోందని అన్నారు. విశ్వవిద్యాలయం విద్యా కార్యక్రమాలను విస్తరించిందని, ఆన్లైన్, ఓడీఎల్ విద్యను బలోపేతం చేసిందని, బోధి వంటి వాటిని అభివృద్ధి చేసిందని, కొత్త భాగస్వామ్యాలను కుదుర్చుకుందని, అంతర్జాతీయ సంబంధాలను పెంచుకుందని, నైపుణ్య, ఉపాధి కల్పన కార్యక్రమాలను విస్తరించిందని పేర్కొన్నారు. సమానత్వం, సమ్మిళితత్వాన్ని తన లక్ష్యానికి కేంద్రంగా విద్యాభివృద్ధిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టిందని, నాణ్యతా హామీని బలోపేతం చేసిందని అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ శిక్షణ, బాషా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వికసిత భారత్, తెలంగాణ రైసింగ్ 2047 కి అనుగుణంగా అనేక విద్యా కార్యక్రమాలను అందించేందుకు ప్రణాళికలు చేశామని వీసీ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం, యూజీసీ, ఎన్ఏఏసీ, సీఓఎల్, సీఈఎంసీఏ, పీఎం-ఉష, జాతీయ, అంతర్జాతీయ విద్యా భాగస్వాములు, పారిశ్రామిక భాగస్వాములు, పూర్వ విద్యార్థులు, ఇతర సంస్థలు అందించిన మద్దతును ఘంటా చక్రపాణి అభినందించారు. కార్యనిర్వాహక మండలి, శాసన సంస్థల సభ్యులు, రిజిస్ట్రార్, డైరెక్టర్లు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక బృందం, అధికారులు, పరిపాలనా సిబ్బంది, సాంకేతిక బృందాలు, ఇతర ఉద్యోగులు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. విశ్వవిద్యాలయం పురోగతి సమష్టి కృషి ఫలితమేనని అన్నారు.

ఓపెన్ యూనివర్సిటీలతో ఉన్నత విద్యలో సమగ్ర మార్పులు : న్యాక్ పూర్వ డైరెక్టర్ ప్రొ. వి. ఎస్ ప్రసాద్

అన్ని వయసుల వారికి, వివిధ ప్రాంతాల, పలు సామాజిక నేపథ్యాల ప్రజలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో ఓపెన్ యూనివర్సిటీలు ప్రధాన పాత్ర పోషించాయని నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (చీూూజ) పూర్వ డైరెక్టర్, డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పూర్వ వైస్-ఛాన్సలర్ ప్రొ. వి.ఎస్. ప్రసాద్ అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (దీ=ూూఖ) 27వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్నాతకోత్సవ ప్రసంగం చేసారు. భారత ఉన్నత విద్యా వ్యవస్థలో ఓపెన్ యూనివర్సిటీ విధానం ప్రారంభంలో విద్యాపరమైన విశ్వసనీయత, గుర్తింపుపై ఆందోళనలను ఎదుర్కొన్నాయని అన్నారు. ఉన్నత విద్య ప్రజాస్వామ్యీకరణకు ఓపెన్ యూనివర్సిటీ వ్యవస్థ గణనీయంగా దోహదపడిందని చెప్పారు. ఇంటి వద్దకే విశ్వవిద్యాలయం రావడం అనేది విద్యా ప్రజాస్వామ్యానికి ఒక విశిష్ట లక్షణమని అన్నారు. ఉన్నత విద్య ఖర్చును ఓడీఎల్ వ్యవస్థ తగ్గించిందని, దేశంలోని ఓపెన్ యూనివర్సిటీలు నైపుణ్యాలు, జ్ఞానాన్ని మెరుగుపరచడానికి అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టాయని ప్రొ. ప్రసాద్ అన్నారు. వికసిత్ భారత్ ఏ 2047 దార్శనికత కింద అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర భారతదేశానికి అవసరమైన మానవ వనరులను నిర్మించడానికి ఇటువంటి ప్రయత్నాలు ముఖ్యమైనవని తెలిపారు. అభ్యాసకుల సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి బహుళవిషయక విద్యకు ఎన్ఈపీ 2020 మార్గదర్శకాలను సార్వత్రిక విశ్వవిద్యాలయాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. విద్యారంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) వినియోగం పెరగడం వల్ల తలెత్తుతున్న నైతిక సమస్యలపై ప్రొ. ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. మానవ అభివృద్ధికి ఒక సాధనంగానే ఏఐ ఉండాలని మనుషులకు యజమాని కాకూడదని సూచించారు. విశ్వసనీయతను నిలబెట్టుకోవడానికి, సమాజ నమ్మకాన్ని పొందడానికి పారదర్శక కార్యకలాపాలు, నమ్మకమైన పరీక్షా విధానం చాలా అవసరమని వెల్లడించారు. విశ్వవిద్యాలయాలు విజయాల పట్ల 'అహం-కేంద్రీకృత' దృక్పథం నుండి 'సామాజిక-కేంద్రీకృత' దృక్పథం వైపు మారాలని ప్రొ. ప్రసాద్ పిలుపునిచ్చారు. డిజిటల్ మౌలిక సదుపాయాలు, వినూత్న ఓ డి ఎల్, ఆన్లైన్ కార్యక్రమాలు, అభివృద్ధి నెట్వర్కింగ్, కొత్త సాంకేతిక పరిజ్ఞానాల సృజనాత్మక వినియోగంపై వైస్-ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి దృష్టి సారిస్తూ ఒక ప్రణాళికా ప్రకారం నిర్దేశించుకున్న అభివృద్ధి నమూనాతో విశ్వవిద్యాలయానికి నాయకత్వం వహిస్తున్నారని కొనియాడారు. ఈ 27 వ స్నాతకోత్సవంలో 23 మంది పరిశోధక విద్యార్థులకు పిహెచ్.డి, ఒకరికి ఎం.ఫిల్ డిగ్రీ ప్రదానం చేసారు. యు.జి.లో 16, పి.జి.లో 22 మొత్తం 38 బంగారు పతకాలను అందజేశారు. పతకాలు అందుకున్నవారిలో మహిళలు 29, పురుషులు తొమ్మిది మంది ఉన్నారు. యు.జి.లో మహిళలు 14, పురుషులు రెండు బంగారు పతకాలను అందుకున్నారు. పి.జి.లో మహిళలు 15, పురుషులు ఏడు బంగారు పతకాలను అందుకున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు చెందిన ఓ ఖైదీ అన్ని సబ్జెక్టులలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణుడై బంగారు పతకం, బుక్ ప్రైజ్ అందుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్నాతకోత్సవంలో మొత్తం 36,145 మంది విద్యార్థులకు డిగ్రీ/పీజీ/డిప్లొమా/సర్టిఫికెట్లు కోర్సుల్లో పట్టాలు ప్రదానం చేసారు. స్నాతకోత్సవంలో 26 మంది పురుష ఖైదీలు, ఒక మహిళా ఖైదీతో సహా మొత్తం 27 మంది (చెర్లపల్లి సెంట్రల్ జైలు, రాజమండ్రి సెంట్రల్ జైలు, కడప సెంట్రల్ జైలు నుండి) డిగ్రీలు అందుకున్నారు. వీరిలో యు.జి. లో 12, పి.జి.లో 15 మంది ఉన్నారు. శ్రీ ఆశ్రిత కు మూడు బంగారు పతకాలు : యు.జి. ప్రోగ్రామ్ లో బొజ్జనపల్లి శ్రీ ఆశ్రిత మూడు బంగారు పతకాలు, కడియాల సాయిభాను రెండు బంగారు పతకాలు, హాజీరా బేగం రెండు బంగారు పతకాలు, శివ పార్వతి చిప్పల రెండు బంగారు పతకాలు, నుకపెయ్యి సురేష్ (ఖైదీ) ఒక బంగారు పతకం, బుక్ ప్రైజ్ అందుకున్నారు. పి.జి. ప్రోగ్రామ్ లో మంతెన శ్రీదేవి రెండు బంగారు పతకాలు, తోట శ్వేత రెండు బంగారు పతకాలు అందుకున్నారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక మండలి సభ్యులు ప్రొ. వి. నిత్యానంద రావు , బోధనపల్లి వేణుగోపాల్ రెడ్డి, బి. వెంకటేశ్వర్ రావు, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్ప చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్ విజయ కృష్ణా రెడ్డి, జి ఆర్ సి ఆర్ డి డైరెక్టర్ ప్రొ. ఈ.సుధారాణి, డీన్స్ ప్రొ ఆనంద్ పవర్, ప్రొ. పల్లవి కాబ్డే, ప్రొ. చంద్రకళ, ప్రొ రాణి రజిత మాధురి, విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా. వై వెంకటేశ్వర్లు , ఈ ఎం ఆర్ ఆర్ సి డైరెక్టర్ ప్రొ. పి వెంకట రమణ, సి ఓ ఈ ఎల్ డైరెక్టర్ ప్రొ. కె శ్రీదేవి, సి.ఐ.క్యూ.ఏ. డైరెక్టర్ ప్రొ. రవీంద్రనాథ్ సోలొమన్, పరీక్షల నిర్వహణ అధికారి ప్రొ. జి. దయాకర్, ఆయా విభాగాల అధిపతులు, డైరెక్టర్స్, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు.. ప్రజాస్వామ్య బలోపేతానికి తొలి అడుగు!

కూకట్‌పల్లిలో ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్‌పై సామా రామమోహన్ రెడ్డి అవగాహన కార్యక్రమం

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలి: బండి రమేష్......

ఎన్నికలకు సమయం తక్కువ.. పట్టభద్రులను చైతన్యపరచాలి: గాదె శివ........

కూకట్‌పల్లి, అక్టోబర్ 7 (నిలువుటద్దం ప్రతినిధి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటర్ ఎన్రోల్మెంట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామా రామమోహన్ రెడ్డి కూకట్‌పల్లి నియోజకవర్గంలో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ ఎన్రోల్మెంట్ ప్రక్రియపై చర్చించారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటును ఎలా నమోదు చేసుకోవాలి, అవసరమైన పత్రాలు ఏమిటి, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రక్రియ ఏమిటి అనే అంశాలపై నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

"మన గళం -- మన ఎమ్మెల్సీ"

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించడంతో పాటు, బడ్జెట్‌కు సంబంధించిన అంశాలపై సూచనలు, సలహాలు అందించేందుకు,

తెలంగాణకు కేంద్రం నుంచి తగిన నిధులు వచ్చేలా తమ వాణిని వినిపించేందుకు ప్రజల తరఫున బలమైన ప్రతినిధిత్వం అవసరమని పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సామా రామమోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా పరిచయం చేస్తూ, ప్రతి పట్టభద్రుడికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాధాన్యతను వివరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు బండి రమేష్ సూచించారు.

పట్టభద్రులందరికీ ఓటర్ ఎన్రోల్మెంట్‌పై అవగాహన కల్పించాలి

కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర పనులతో బిజీగా ఉండే పట్టభద్రులను సంప్రదించి ఓటర్ ఎన్రోల్మెంట్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. డిగ్రీ, బీటెక్ లేదా అంతకంటే ఉన్నత విద్యను పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించడంతో పాటు, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలనే లక్ష్యంతో సామా రామమోహన్ రెడ్డికి మద్దతుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

సామా రామమోహన్ రెడ్డి ప్రజా సేవా దృక్పథంపై చర్చ

సమావేశంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు సామా రామమోహన్ రెడ్డి ప్రజా సమస్యలపై స్పందించిన తీరు, సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లిన విధానం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని ప్రస్తావించారు. ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ వారి తరఫున గొంతుకగా నిలిచేందుకు చేస్తున్న ప్రయత్నాలను నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు తమ మద్దతు ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో పార్టీ తరఫున తమ వంతు కృషి చేస్తామని పలువురు నాయకులు తెలిపారు.

యువ నాయకత్వానికి ప్రాధాన్యతపై ప్రశంసలు

అదేవిధంగా యువతకు అవకాశాలు కల్పిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను నాయకులు ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ యువతను ప్రజాసేవలోకి తీసుకువస్తూ కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటర్ ఎన్రోల్మెంట్‌ను పూర్తి చేసుకుని, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సమావేశంలో నాయకులు కోరారు.

మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్ నిలువుటద్దం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు బీసీలు అందరమేకమై బీసీలకు రాజ్యాధికారం వచ్చే విధంగా మీ సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. వారు సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా బహుజనులకు ఓబీసీలకు అండగా నిలబడతాననీ, ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అన్ని బీసీ కుల సంఘాల తరఫున వారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచందర్ యాదవ్.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

సంగారెడ్డి, అక్టోబర్ 7 నిలువుటద్దం ప్రతినిధి : రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టి, ప్రమాద మరణాలను తగ్గించాలని రాష్ట్ర డీజీపీ సి వి ఆనంద్, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబరితి, సూచించారు. రోడ్డు భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ సమీక్ష నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ, రవాణా శాఖ కమిషనర్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల వారీగా సమగ్ర రోడ్డు భద్రతా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని, అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాల అనంతరం తక్షణ వైద్య సేవలు అందేలా పోలీస్, ఆరోగ్య, 108 సేవల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, జిల్లా వారీగా చేపట్టిన చర్యలు, పురోగతి, తదుపరి కార్యాచరణతో కూడిన జిల్లా వారీ నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంగారెడ్డి కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ పాండు, డి ఎం ఎం హెచ్ ఓ, ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ ఎ ఐ, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి ఎన్నికల వీడియో కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష

పాడేరు, అక్టోబర్ 7 నిలువుటద్దం ప్రతినిధి : రేపు నిర్వహించనున్న ఎన్నికల సంబంధిత వీడియో కాన్ఫరెన్స్ (ఎజ) నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, ఐఏఎస్ బుధవారం పాడేరులో పంచాయతీరాజ్, పంచాయతీ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో ఎన్నికల సన్నద్ధతపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, ప్రస్తుత పురోగతి, పెండింగ్‌లో ఉన్న అంశాలు, గ్రామ పంచాయతీల స్థాయిలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేపటి వీడియో కాన్ఫరెన్స్‌లో సమర్పించాల్సిన ఎన్నికల సంబంధిత సమాచారం, నివేదికలు, గణాంకాలు మరియు తాజా పురోగతి వివరాలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్నికల సంబంధిత వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన సమాచారాన్ని ఎలాంటి లోపాలు లేకుండా సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాలు, వార్డులు, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను తాజా సమాచారంతో నవీకరించుకోవాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పరిశీలన

పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, లైటింగ్, మరుగుదొడ్లు, పారిశుధ్యం, ర్యాంపులు, రహదారి సౌకర్యం తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా లోపాలు లేదా సమస్యలు గుర్తించినట్లయితే వాటిని వెంటనే సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

మారుమూల, గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలోని మారుమూల, గిరిజన ప్రాంతాలు మరియు రవాణా పరంగా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, ఎన్నికల, పోలీస్ మరియు ఇతర సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని అధికారులకు సూచించారు.

పెండింగ్ అంశాలను వెంటనే పూర్తి చేయాలి

ఎన్నికలకు సంబంధించి ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గుర్తించి, వాటిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రేపటి వీడియో కాన్ఫరెన్స్‌లో అడిగే ప్రతి అంశానికి సంబంధించి ఖచ్చితమైన, తాజా సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

Printed, Published and owned by Y. Ramadevi on behalf of NAGAPUBLICATIONS and printed of Koushik Printers, Vidya Nagar, Hyderabad
Published.... 3/5, MIG Flats, KPHB, Hyderabad 500072, Editor Y. Nagaraju, Ph. No. 9059548848 RNI:APTEL/2001/14027